# పాఠశాల సముదాయాలు - నిర్వహణ

## ఎందుకు?

ఎలిమెంటరీ స్థాయిలో గుణాత్మ క విద్యను పెంపొందించడానికి విద్యాసంవత్సరం 2014-15 నందు ఉపాధ్యాయ శిక్షణలకు కొనసాగింపుగా "స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు" నిర్వహించబడతాయి.

## లక్ష్యాలు :

- ఉపాధ్యాయుల్లో వృత్తిపర నైపుణ్యాలను అభివృద్ధి పరచడం.
- విద్యావిషయకంగా ఉపాధ్యాయులకు నిరంతర సహకారం అందించడం.
- తరగతి గదులలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడం.
- ఎలిమెంటరీ స్థాయిలో గుణాత్మక విద్యను పెంపొందించడం.
- పాఠశాల నాయకత్వాన్ని పెంపొందించడం.
- విద్యా, మానవ వనరులను సమర్ధవంతంగా వినియోగించడం.
- విద్యా సంవత్సరం 2014-15 నందు ఆగష్టు నుండి మార్చి వరకు నిర్వహించబడుతాయి. మొత్తంగా 8 కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించబడతాయి.
- ప్రాధమిక తరగతులలో 1 నుండి 5 తరగతులకు తెలుగు / ఇంగ్లీషు మరియు గణితం / పరిసరాల విజ్ఞానం 6,7, 8 తరగతులలో గణితం, సామాన్యశాస్త్రముల యందు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించబడతాయి.

| స్థాయి | తరగతి | సమావేశాల సంఖ్య | హాజరు |
|---|---|---|---|
| ప్రాధమిక<br>1. తెలుగు / ఇంగ్లీషు | 1, 2 తరగతులు<br>1 నుండి 5 తరగతులు | 08<br>08 | ప్రాధమిక స్థాయిలో సంబంధిత తరగతులు, సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు |

| | | | |
|---|---|---|---|
| 2. గణితం / ప.వి | 3, 4, 5 తరగతులు<br>1 నుండి 5 తరగతులు | | |
| ప్రాథమికోన్నత | 6, 7, 8 తరగతులు | 08 | ప్రాథమికోన్నత స్థాయిలో సంబంధిత తరగతులు, సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు |

## ఎప్పుడు :

- ❖ ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు నెల మొదటి వారంలో మరియు ప్రాథమికోన్నత స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు నెల చివరి వారంలో నిర్వహించబడతాయి.

## ఎవరు :

- ❖ కాంప్లెక్స్ సమావేశాల సక్రమ నిర్వహణకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎంపిక చేయబడిన MRC (Mandal Resource Group) సభ్యులు బాధ్యత వహిస్తారు.
- ❖ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ, ఎజెండా అంశాలు ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పిస్తూ రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయం సర్వ శిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నుండి యం.ఇ.ఓ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, యం.ఆర్.జి సభ్యులకు ప్రతి నెల మొదటి లేదా నిర్ధారిత పని దినాన టెలికాన్ఫరెన్స్ నిర్వహించబడుతుంది.

## నిధులు :

- ❖ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ, టి.ఎల్.ఎమ్ తయారీ, కన్వయన్స్ అలవెన్స్, భోజన సదుపాయం కొరకు ప్రతి ఉపాధ్యాయునికి గరిష్టంగా రూ. 100 కేటాయించబడతాయి.

***నోటు : కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయుల హాజర తప్పని సరి. సమావేశాలు జరిగే రోజులలో వైద్య సెలవు తప్ప మరే ఇతర సెలవులు మంజూరు చేయబడవు.***

## కాంప్లెక్స్ సమావేశాలలో చర్చించే ప్రత్యేక అంశాలు :

- ❖ నెల వారీ షెడ్యూల్ అనుసరించి, నిర్ధారిత అజెండా ప్రకారం కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించబడతాయి.
- ❖ ప్రతినెలా అజెండా నందు ఒక ప్రత్యేక అంశానికి ప్రాధాన్యత ఈయబడి చర్చించబడుతుంది.

**అంశాలు :**

| ప్రాథమిక స్థాయి | |
|---|---|
| 1, 2 తరగతులు గణితం మరియు తెలుగు | 3, 4, 5 తరగతుల గణితం / ఆంగ్లం |
| నిరంతర సమగ్ర మూల్యాంకనం | నిరంతర సమగ్ర మూల్యాంకనం సమ్మేటివ్ అసెస్‌మెంట్ ఫార్మేటివ్ అసెస్‌మెంట్ |
| శిశు మనో విజ్ఞానశాస్త్రం మరియు బాలల హక్కులు | గణితంలో క్లిష్టమైన భావనలు - అవగాహన |
| ధ్యానం, యోగా మరియు ఆటలు | శిశు మనోవిజ్ఞాన మరియు బాలల హక్కులు |
| బోధనా సామగ్రి తయారీ వినియోగం | ధ్యానం యోగా మరియు ఆటలు |
| థియేటర్ అర్ట్స్ | సమ్మిళిత విద్యకు అనుసరించాల్సిన పద్ధతులు |
| పిల్లల ప్రగతి అంచనా ప్రశ్నాపత్రాల తయారీ | పాఠశాల నాయకత్వం |
| రాజ్యాంగ, సాంస్కృతిక విలువలను పెంపొందించడం | |

## ప్రాథమికోన్నత స్థాయి

| 6, 7, 8 తరగతుల గణితం / సామాన్యశాస్త్రం |
|---|
| నిరంతర సమగ్ర మూల్యాంకనం, సమ్మేటివ్ అసెస్‌మెంట్, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ |
| శిశు మనో విజ్ఞాన శాస్త్రం మరియు బాలల హక్కులు |
| ధ్యానం, యోగా మరియు ఆటలు |
| సమ్మిళిత విద్యకు అనుసరించాల్సిన పద్ధతులు |
| పాఠశాల నాయకత్వం |

- మండలములో నెల మొదటి వారంలో ప్రాధమిక స్థాయిలో 2 రోజులు, ప్రాధమికోన్నత స్థాయిలో 2 రోజులు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలి.
- సమావేశాలు నిర్వహించే సమయంలో పాఠశాలలను మూసివేయరాదు.
- ఏకోపాధ్యాయ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులలో 1, 2 తరగతుల ఉపాధ్యాయులు లాంగ్వేజ్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కావాలి.
- ఏకోపాధ్యాయ పాఠశాలలు మూతపడకుండా యం.ఇ.ఓ తగు చర్యలు తీసుకోవాలి. సమావేశాలు మధ్యాహ్నము 3 గం॥ నుండి సాయంత్రము 5 గం॥ వరకు నిర్వహించాలి.

## ప్రాధమికోన్నత స్థాయి కాంప్లెక్సులు

- కాంప్లెక్స్ నిర్వహించే సబ్జెక్టులు, గణితం , సామాన్యశాస్త్రం
- మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఆ మండలంలతో రెండు కాంప్లెక్స్‌లను గణితము, సామాన్యశాస్త్రములకు కేటాయించాలి.
- కాంప్లెక్స్‌లో సుమారు 20 - 30 మందితో సమావేశం ఏర్పరచేటంత గది ఉండేటట్లుగా చూడాలి.
- సైన్సుకు కేటాయించిన స్కూల్ కాంప్లెక్స్‌లో ల్యాబ్ సౌకర్యం ఉండేలా ఎంపిక చేయాలి.
- ఆర్.ఓ.టి గణిత ల్యాబ్ ఉండేటట్లుగా చూడాలి.
- కాంప్లెక్స్ సక్రమ నిర్వహణకు యం.ఆర్.జి స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌కి సహకరించాలి.

## కాంప్లెక్సుల ఎంపిక :

- ప్రతి మండలములో 6 కాంప్లెక్స్ సెంటర్లను, ప్రాధమిక స్థాయికి, పనిచేయుచున్న ఉపాధ్యాయుల సంఖ్యను ఆధారంగా ఎంపిక చేయాలి. మండలములో తక్కువ కాంప్లెక్స్‌లు ఉన్నట్లయితే ఒకే కాంప్లెక్స్‌కు రెండు సెంటర్లు కేటాయించాలి.
- ప్రాధమికోన్నత స్థాయిలో మండలానికి 2 కాంప్లెక్స్ సెంటర్లను ఎంపిక చేయాలి.

- ❖ కాంప్లెక్స్ సెంటర్లలో సుమారు 40 - 50 మంది టీచర్లు పట్టే ఒక పెద్ద హాలు ఉండేటట్లు చూడాలి. వచ్చే టీచర్లు కనీస అవసరాలు తీర్చే విధంగా వసతులు ఉండాలి.
- ❖ ఆర్.ఓ.టి ఉన్న స్కూల్‌ను కాంప్లెక్స్ కొరకు ఎంపిక చేయుట ఉత్తమం.

## ప్రాధమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్

- ❖ ఇవి మండలానికి 2 సెంటర్లు చొప్పున ఉంటాయి. ఉపాధ్యాయుల సంఖ్యకు అధారంగా సెంటర్లు నిర్ణయించాలి. (50 మందికి)
- ❖ ప్రతి నెల మొదటి వారంలో 2 రోజులు జరుగుతాయి.
- ❖ ఉదా: 1. తెలుగు / ఇంగ్లీషు

  2. గణితం / పరిసరాల విజ్ఞానం

## ప్రాధమికోన్నత స్థాయికి కేటాయించే కాంప్లెక్స్‌లు

- ❖ ఇవి మండలానికి 2 రోజులు జరుగుతాయి.

ఉదా॥ గణితం మరియు సామాన్యశాస్త్రం

## నిధుల కేటాయింపు (యూనిట్ కాస్ట్)

- ❖ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణకు, టి.ఎల్.ఎమ్ తయారీ, రవాణా సౌకర్యం భోజన సదుపాయాల కొరకు ఉపాధ్యాయునికి ఒక్కొక్కరికి నిర్వహణా ఖర్చు నిమిత్తం గరిష్ఠంగా రూ॥ 100 కేటాయించబడుతుంది.
- ❖ సమావేశానికి హాజరయ్యే ప్రతి ఉపాధ్యాయునికి రవాణా సౌకర్యం కొరకు రూ॥ 30/- చెల్లించబడుతుంది.
- ❖ సమయం వృధా కాకుండా ఉండే విధంగా ప్రతి సమావేశము నందు మధ్యాహ్నం శిక్షణార్ధులకు భోజన వసతి కల్పించాలి. దీని కొరకు రూ॥ 40/- వరకు వెచ్చించవచ్చు.
- ❖ టి.ఎల్.ఎమ్ తయారీ, స్టేషనరీ కొనుగోలు నిమిత్తం ప్రతి శిక్షణార్ధునికి రూ॥ 10/- వంతున లెక్కించి వచ్చిన మొత్తం నుండి అవసరమైన సామగ్రిని సమకూర్చుకోవాలి.

ఉదా॥ శిక్షణార్థులు : 50

ఒక్కొక్కరికి కేటాయించిన మొత్తం : 10

50 మందికి మొత్తం : 50x10= రూ. 500/- అనగా ప్రతి సమావేశం నందు టి.ఎల్.ఎమ్ తయారీ, స్టేషనరీ కొనుగోలు మొత్తంగా రూ. 500/- లను అవసరం మేరకు వినియోగించవచ్చు.

- Standard టి.ఎల్.ఎమ్ కొనుగోలు కోసం రూ॥ 20 వెచ్చించవచ్చు. అనగా 50x20= రూ. 1000/-.
- ప్రతి సమావేశం నందు కనీసం Standard గా ఉండే టి.ఎల్.ఎమ్ కొరకు ప్రణాళిక ప్రకారం అవసరమైన వాటిని కొనుగోలు చేయవచ్చు.
- కొనుగోలు చేసిన వాటిని కాంప్లెక్స్ స్టాక్ రిజిష్టర్ నమోదు చేయాలి. వాటిని ఇష్యూ రిజిష్టర్ నందు వ్రాసి ఉపాధ్యాయులు అవసరం మేరకు వారి పాఠశాలలకు తీసుకొని వెళ్ళవచ్చు.
- Standard టి.ఎల్.ఎమ్ కొరకు కేటాయించిన మొత్తం నుండి కాంప్లెక్స్ సమావేశాలకు అతిథులుగా విచ్చేసిన విషయ నిపుణులకు వారు తీసుకున్న క్లాస్‌కు కనిష్టంగా రూ॥ 200/- గరిష్టంగా రూ॥ 500/- చెల్లించవచ్చు. (Guest Lecture)
- Standard టి.ఎల్.ఎమ్ కొరకు కేటాయించిన మొత్తంలో తరగతి వారీ సైన్స్ కిట్ తయారీకి వినియోగించవచ్చు. వీలైనన్ని ఎక్కువ మొత్తంలో తయారైన కిట్లను కాంప్లెక్స్ నందలి పాఠశాలలకు అందించవచ్చు.

# మండల రిసోర్స్ గ్రూపు

## ప్రాధమిక స్థాయి :

సబ్జక్టుకు ఇద్దరు (2) యం.ఆర్.జిల చొప్పున మండలానికి 3x2=6 గురు యం.ఆర్.జి సభ్యులను ఎంపిక చేయాలి.

## ప్రాధమికోన్నత స్థాయి :

మండలానికి సబ్జెక్టుకి ఒక్కరు చొప్పున ఇద్దరిని ఎంపిక చేయాలి.

## యం.ఆర్.జి విధులు :

- అలాట్ చేసిన  కాంప్లెక్స్‌కు సంబంధించిన హెడ్ మాస్టర్‌ను ప్రణాళిక తయారీ కోసం కలవాలి.
- కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌తో రాష్ట్రం నుండి టెలికాన్ఫరెన్స్ హాజరు కావాలి.
- టెలికాన్ఫరెన్స్‌లో చెప్పిన సమాచారాన్ని Complex minutes Book లో రాసుకోవాలి / నమోదు చేసుకోవాలి.
- విషయ నిపుణునిగా వ్యవహరించాలి.
- సమీక్షలలో తగిన సహకారాన్ని అందించాలి.
- డెమో నిర్వహణకు సహకరించాలి. యం.ఆర్.జి కూడా పాఠం చెప్పాలి.
- కాంప్లెక్స్ నందు తయారు చేయబడిన టి.ఎల్.ఎమ్‌ను భద్రపరచాలి.
- కాంప్లెక్స్ స్థాయి టి.ఎల్.ఎమ్ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి. కాంప్లెక్స్ నందు టి.ఎల్.ఎమ్ కార్నర్ ఏర్పాటుకు కృషి చేయాలి.
- కాంప్లెక్స్ రికార్డులు మరియు రిజిష్టర్లు నిర్వహణలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌కి సహకారం అందించాలి.
- మండల కేంద్రానికి, కాంప్లెక్స్‌కు సంబంధించిన అన్ని రిపోర్టులు చేరేలా చూడాలి.
- కాంప్లెక్స్ నందు నిర్వహించే కార్యక్రమాల డాక్యుమెంటేషన్‌కు బాధ్యత వహించాలి.

## టెలికాన్ఫరెన్స్

ప్రతి నెల మొదటి పని దినాన లేదా నిర్ధారిత తేదీన కాంప్లెక్స్ సమావేశ నిర్వహణ, ఎజెండా అంశాలపై అవగాహన కల్పిస్తూ రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయం సర్వ శిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నుండి యం.ఇ.ఓ స్కూల్ కాంప్లెక్స్, హెడ్ మాస్టర్, యం.ఆర్.జి సభ్యులకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించబడుతుంది.

## హాజరు కావలసిన వారు

| క్ర.సం | ప్రాథమిక స్థాయి | ప్రాథమికోన్నత స్థాయి |
|---|---|---|
| 1 | యం.ఇ.ఓ -1<br>స్కూల్ కాంప్లెక్స్ - ప్రధానోపాధ్యాయులు<br>యం.ఆర్.జి - 6<br>తెలుగు - 2, గణితం - 2, ఇంగ్లీషు - 2 | యం.ఇ.ఓ - 1<br>స్కూల్ కాంప్లెక్స్ - 2<br>(ప్రధానోపాధ్యాయులు ఉన్న వారు)<br>యం.ఆర్.జి<br>గణితం - 1<br>సైన్సు - 1 - 2 |

## విధులు - బాధ్యతలు (Roles and Representations)

టీచర్

స్కూల్ కాంప్లెక్స్‌లలో టీచర్ చేయవలసినవి :

- కాంప్లెక్స్ మీటింగుకు సంబంధిత సబ్జక్టుకు సంబంధించిన తరగతుల టెస్టు బుక్స్‌తో హాజరుకావాలి.
- విద్యార్థుల యొక్క ప్రగతి, పూర్తి అయిన సిలబస్‌లను సూచించే రిపోర్టులను, రికార్డులను తీసుకొని రావలెను.
- ఎజెండా ప్రకారం చర్చించవలసిన అంశాలపై ముందుగా అవగాహన పొంది ఉండాలి. సంసిద్ధతతో సమావేశానికి రావాలి.
- తరగతి గదిలో ఎదురయ్యే సమస్యలను కాంప్లెక్స్ నందు చర్చించి పరిష్కారాలను కనుగొనాలి.

- స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ చేయు సమీక్షలలో పాల్గొనాలి. అడిగిన సమాచారాన్ని అందజేయాలి.
- తమ పాఠశాలలో విజయగాధను (సక్సెస్ స్టోరీస్) స్కూల్ కాంప్లెక్స్‌లో వివరించి మిగతా టీచర్లను చైతన్యపరచాలి.
- స్కూల్ కాంప్లెక్స్‌లో డెమో లెసన్ చెప్పుటకు సంసిద్ధులై ఉండాలి.
- స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఏర్పరచిన సబ్జెక్టు ఫోరం నందు చురుగ్గా పాల్గొని జిల్లా రాష్ట్రస్థాయిలో ఉన్న ఫోరంతో అనుసంధానం కావాలి.
- టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ పొందిన యం.ఆర్.జి చెప్పే ప్రత్యేక అంశాన్ని అర్థం చేసుకొని పాఠశాల యందు అమలు పరచాలి.

## స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు (School Complex Head Master)

- స్కూల్ కాంప్లెక్స్ సమయసారణి (Time Table), అజెండా అంశాలు అన్ని పాఠశాలలకు ముందుగా చేరేటట్లు చూడాలి.
- State Level Teleconference నకు హాజరు కావాలి.
- సబ్జెక్టు యం.ఆర్.జిలు కూడా టెలికాన్ఫరెన్స్ కొరకు ఆర్.ఓ.టి సెంటర్ వచ్చేటట్లు చూడాలి.
- కాంప్లెక్స్ నిర్వహించేటప్పుడు యం.ఆర్.జిలతో సమన్వయం కలిగి ఉండాలి.
- టీచర్లు (Complex Participants) కు కనీస అవసరాలు Refreshment లు అందుబాటులో ఉండేటట్లు చూడాలి.
- Participants అందరూ సమయపాలన పాటించేలా చూడాలి.
- ఎజెండా ప్రకారం కాంప్లెక్స్ కార్యక్రమాలు జరిగేలా చూడాలి.
- కాంప్లెక్స్‌లో తయారు చేయు టి.ఎల్.ఎమ్‌కు కావలసిన మెటీరియల్ అందుబాటులో ఉంచాలి.
- సమీక్షలు చేసేటప్పుడు School wise, Subject wise, పిల్లల ప్రగతిని చర్చించి, వాటికి సూచించిన ఫార్మాట్‌లో నింపాలి.

- టెలికాన్ఫరెన్స్ ద్వారా బోధించిన ప్రత్యేక అంశాన్ని యం.ఆర్.జి సహకారంతో, టీచర్లు అందరికీ అర్ధమయ్యేటట్లు చూడాలి. పాఠశాలల విజిట్‌కి వెళ్ళేటప్పుడు ఆ అంశాల యందు కూడా దృష్టి సారించాలి.
- కాంప్లెక్స్ నిర్వహించడంలో నిధులను సక్రమ వినియోగం చేసి యు.సిలు పొందుపరచిపై కార్యాలయాలకు సమర్పించాలి.
- కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలలో గుణాత్మక విద్యకు కృషి చేయాలి.

## మండల విద్యాశాఖాధికారి :

- మండల స్కూల్ కాంప్లెక్స్ సెంటర్లు ఎంపిక చేయుట.
- యం.ఆర్.జిలను ఎంపిక చేయుట.
- ఏ ఏ కాంప్లెక్స్‌లకు ఏ ఏ ఉపాధ్యాయ హాజరు కావాలో ముందుగానే నిర్ణయించాలి.
- టెలికాన్ఫరెన్స్‌కి హాజరు కావాలి.
- ఉపాధ్యాయులు సంబంధిత కాంప్లెక్స్‌లకు హాజరు అయ్యేలా చూడాలి.
- పాఠశాలలు మూత పడకుండా తగు చర్యలు చేయాలి.
- కాంప్లెక్స్ సమావేశాలను విధిగా సందర్శించాలి.
- కాంప్లెక్స్ స్థాయి నుండి వచ్చే రిపోర్టులను క్రోడికరించి నివేదికలను జిల్లా స్థాయికి పంపాలి.
- కాంప్లెక్స్ సమీక్షలలో, గ్రేడింగ్‌లో వెనుకబడిన పాఠశాలలను తరచు సందర్శించి వారి విద్యావిషయక అంశాలలో సహకారం అందించాలి.
- కాంప్లెక్సుకు విడుదల చేసిన నిధులను, స్కూల్ కాంప్లెక్స్‌లలో సక్రమంగా వినియోగించేలా చూడటం యు.సిలను సేకరించి జిల్లా కేంద్రాలకు పంపించాలి.

## జిల్లా ప్రాజెక్టు కార్యాలయం, సర్వ శిక్షా అభియాన్

- నిర్ధారిత స్కూల్ కాంప్లెక్స్‌ల షెడ్యూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారులకు పంపించాలి.

❖ అందరు సెక్టోరల్ ఆఫీసర్లు కాంప్లెక్స్ సెంటర్లను విధిగా సందర్శించాలి.

❖ మండల స్థాయి నుండి వచ్చిన కాంప్లెక్స్ సమాచారాన్ని క్రోడీకరించి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయానికి, సర్వ శిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి పంపాలి.

❖ కాంప్లెక్స్ నిధులను ముందుగా కాంప్లెక్స్‌లకు చేరేలా చూడాలి. వాటి సక్రమ వినియోగానికి కృషి చేయాలి. యు.సిలను ఎప్పటికప్పుడు పొందాలి.

## స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ :

నిర్వహించు వారు : School Complex Head Master, MRG

సమయం : ఉదయం 9.00 నుండి 4.30 సాయంత్రం వరకు

స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణలో సాధారణ అంశాలు :

1. ప్రార్థన
2. School wise – class wise – Subject wise
3. Best Practices
4. తరగతి గదిలో ఎదురయ్యే సమస్యలపై చర్చ - సాధన
5. Demo Lesson on difficult concept (concept related teaching)
6. బోధనా అభ్యసన సామగ్రి తయారీ.
7. సమీక్షలు
8. పాఠశాల యొక్క రిజిష్టర్లు ఆఫ్‌డేట్‌గా ఉన్నాయో లేవో చెక్ చేయాలి.
9. సమ్మేటివ్ ప్రశ్నాపత్రాల తయారీ
10. Implementation on Innovative activities చర్చ - సమీక్ష
11. సబ్జెక్టు ఫోరం
12. కాంప్లెక్స్ నందు గల "ఎ" గ్రేడు పాఠశాలల సందర్శన.

ప్రత్యేక అంశాలు (Specific Agenda)

ప్రత్యేక అంశాలు టేబుల్ నందు ఈయబడిన అంశాలలో ఒక అంశముపై చర్చించాలి.